

# కళాకారులు

**కళ లక్ష్యం ఏమిటి? అన్నది తేలే ప్రశ్న కాదు. కళ కళకోసమే అని ఒక వాదం ఉంది. విశ్వశ్రేయస్సుకొరకు ఉద్దేశించినది మాత్రమే అని మరొక వాదం ఉంది. ఏమైనా కళకు జీవితం అంకితం చేసుకొన్నవారి స్వాతంత్ర్యం పరిమితం కాకూడదన్న అంశంలో విభేదాలు ఉండడానికి అస్కారంలేదు.**

ప్రశాంత వాతావరణం. శశాంకుని ఆశ్రమం సూర్యభగవానుడి స్వర్ణకాంతిలో ప్రకాశిస్తూంది. కళాకారుని హృదయంలా ఉద్యానం పలురకాల పుష్పలతలతో శోభిస్తూంది. మలయమారుతం వనమంతటా సౌరభం వెదజల్లుతూంది. నీరెండలో అటు ఇటు తిరుగుతున్న లేళ్ళు నేత్రానందంగా ఉన్నవి. వనమంతటికీ తానే రాణి అయినట్లు ఒక నెమలి గుమ్మమామిడి కొమ్మ అధిష్ఠించింది. చిరస్మరణీయమైన ఈ మనోహర దృశ్యాలకు శశాంకుని కళా హృదయమే కారణమై ఉండవచ్చు.

ఆ ఆశ్రమంలోని ముఖ్యమైన భాగాలు రాధాకృష్ణ మందిరము, నృత్యశాల. ఆచార్య శశాంకుడు ఆరాధించే రాధాకృష్ణులు పాలరాయితో మలచిన దివ్యసుందర విగ్రహాలు.

నిర్ఝరిణి నిత్యమూ వేకువనే మేల్కొని స్నానం చేసి శుచిఅయి రాధాకృష్ణులకు పూజా ద్రవ్యాలు సమకూరుస్తుంది. శశాంకుడు స్నాన సంధ్యలు ముగించి పూజకు ఉపక్రమిస్తాడు. పూజ సాగినంతసేపూ నిర్ఝరిణి చిత్రాసనంమీద కూర్చుని రాధాకృష్ణులను ఏకాగ్ర చిత్తంతో ధ్యానిస్తుంటుంది. ఆచార్యుడు క్షీరఫలాలు దేవునికి నైవేద్యమిచ్చిన పిదప నీరాజనం సమర్పిస్తాడు. నిర్ఝరిణి కర్పూర హారతి కళ్ళ కద్దుకొని ప్రసాదం స్వీకరిస్తుంది. తదుపరి ఉభయులు సంగీత సాధన ప్రారంభిస్తారు. నిర్ఝరిణి వీణ తీసుకొని వచ్చి ఆచార్యుని ముందుంచి, తొలుత గురువుకు, పిమ్మట వీణకు ప్రణమిల్లుతుంది.

ఉజ్జయిని రాజధానిగా సముద్రగుప్తుడు పరిపాలిస్తున్న కాలమది. ఆ కాలం గుప్తవంశపు రాజుల పాలనకు వన్నె తెచ్చిన దనడంలో సందేహం లేదు. సముద్రగుప్తుని ధర్మ పాలనలో ప్రజలు సకల సుఖములు పొందుతూ, రాజుపట్ల భక్తి విశ్వాసాలు కలిగిఉన్నారు. అప్పట్లో చతుష్షష్టి కళలూ రాజపోషణలో అభివృద్ధి చెందుతున్నవి. రాజు సర్వ విద్యాపారంగతుడు, కళాప్రియుడు, కళాపోషకుడు.

ఆచార్య శశాంకుడు సముద్రగుప్తుని సమకాలికుడు. అతడు అసమాన కళావేత్త. గానంలోనేమి, నృత్యంలోనేమి నిరుపమాన ప్రజ్ఞా సంపన్నుడు. కళారాధనలో సర్వ స్వతంత్రుడు.

శశాంకుని శిష్యురాలు నిర్ఝరిణి. బుద్ధి విశేషంలో ఆచార్యునితో సమానురాలు. సుగుణ సంపన్న. ఆమె కులానికి వేశ్య. అయినా ఆచార్యుని క్రమశిక్షణలో కళాభ్యాసంలో సంతరించుకొన్న ప్రజ్ఞా ప్రాభవాలు, సత్ప్రవర్తన బ్రహ్మ తేజస్సుగా రూపొందినట్లు ఆమె ముఖం వెలుగొందుతూంటుంది.

నిర్ఝరిణి తన కళాభ్యాసంలో పరిపూర్ణత సాధి... దినమది. ...మె సంగీత సాధన ముగించి, ...త్యశాలలో ప్రవేశించినది. అక్కడ నేలను ...గ మైన తివాచి పరచబడి సుందరంగా ...డంపీద ఉమాశంకరులు, రాధాకృష్ణుల రూపాలు వివిధ నృత్య భంగిమలలో చిత్రితమై కళామయంగా ఉన్నవి. హాలులో మధ్యగా నటరాజ విగ్రహం అలంకరింపబడి ఉన్నది.

ఆనాటి కడపటి నృత్యవిశేషం పార్వతీదేవి తన హృదయార్పణగా పరమేశ్వరునికి పుష్పాంజలి సమర్పించే సన్నివేశం. నిర్ఝరిణి నృత్యం చేయగా శశాంకుడు ఆనందంతో మృదంగం వాయిస్తూ ఆమెను అనుసరించాడు. నృత్య సన్నివేశానికి అనుగుణంగా నిర్ఝరిణి ప్రదర్శించిన భక్తి పారవశ్యము, సహజత్వము శశాంకుని ఆనందంలో ముంచెత్తినవి.

నృత్యం ముగిసింది. ఆచార్యుని ముఖంలో సంతృప్తి నిండుకొన్నది. "అమ్మా, నిర్ఝరిణీ! నేటితో నువ్వు నృత్య సంగీతాలలో పరిపూర్ణురాలవయ్యావు. నా శ్రమ ఫలించింది. ధన్యుణ్ణి!" అన్నాడు.

అందు కామె, "తండ్రీ! మహా ప్రసాదం! ఇదంతా తమ ఆశీర్వాదమే!" అన్నది.

"ఈశ్వర కటాక్షం!" అని శశాంకుడు ఆలోచనలో మునిగిపోయాడు. ప్రియ పుత్రి సమానురాలు నిర్ఝరిణి. విద్యలలో ఆరితేరింది. ఆమె విద్యాభ్యాసం సమాప్తమైంది. ఒక దశాబ్దంగా ఆమెతో ఉన్న సన్నిహిత సంబంధం నాటితో ముగిసిపోతుంది. ఆమె తల్లి కళావతి. రాజాస్థాన నర్తకి. కళావతికి తన కుమార్తెను రాజాస్థానంలో నర్తకిగా చేర్పించాలనే కోరిక ఉన్నది. కాని శశాంకుని ఆజ్ఞానుసారం నడుచుకోవాలనే నిర్ఝరిణి నిశ్చయించుకొన్నది. ఆచార్యుడు చెప్పకపోయినా తన శిష్యురాలు రాజానుగ్రహంతో జీవనోపాధికి తన కళను ఉపయోగించడం ఆయనకు త్రికరణ శుద్ధిగా ఇష్టంలేని పని. 'దైవ సంకల్పం ఎలా ఉందో ఎవరు నిర్ణయించగలరు?' అని భావించి చివరికి ఆచార్యుడు తన మనసును సమాధానపరచుకొన్నాడు.

అంతలో ఒక పరిచారిక వచ్చి, "అయ్యా, రాజభటులు తమ దర్శనార్థం వచ్చి ఉన్నారు" అని మనవి చేసింది. "లోనికి పంప"మని శశాంకుడు ఆజ్ఞాపించాడు.

రాజభటులు ప్రవేశించి శశాంకునికి నమస్కరించి, రాజు పంపిన లేఖను సవినయంగా ఆయనకు అందజేశారు. ఆచార్యుడు దానిని చదవమని నిర్ఝరిణికి ఇచ్చాడు.

"రాజాధిరాజ శ్రీ సముద్రగుప్త విరచిత ఆహ్వాన పత్రము. ఆచార్యవర్యా, శశాంకా! నమస్కృతులు. తమరు నృత్య సంగీత కళలలో నిరుపమానులని తెలుసుకొన్నాము. తమరు మా ఆస్థానంలో ఆచార్యపీఠం అలంకరించవలసినదిగా కోరుతున్నాము. నేటివరకు ఆ పీఠం అధిష్ఠించగలవారు కరువైనారు. తమ రీ కొరత తీర్చడానికి మేము పంపిన పల్లకిలో మా ఆస్థానానికి దయ చేయవలసినదని ప్రార్థిస్తున్నాము.

అనుగ్రహింపుడు—
సముద్ర గుప్తుడు."

నిర్ఝరిణి లేఖ చదివి, "పరమ సంతోషం. తమరు రాజాస్థానంలో సానబెట్టిన మాణిక్యంలా ప్రకాశిస్తారు" అంది.

"ఆగమ్మా, నిర్ఝరిణీ! తెలియని మాటలు అనవద్దు. ఏమిటది? కళారాధకులు కూడా కళామతల్లికి అపచారం చేస్తారా? అలా ఎన్నటికీ జరగదు. సంస్కార రహితమైన విద్య నిరర్థకం!" అన్నాడు ఆచార్యుడు.

"నే నపరాధినా, గురువర్యా? నా కేమీ సంస్కారం లేదా?" అన్నది నిర్ఝరిణి.

శశాంకుడు సాలోచనగా అన్నాడు: "అమ్మా, నువ్వు చిన్నదానివి. నీ కింకా ఏ విషయమూ తెలియదు. సంస్కారం అన్నది కాలక్రమేణా అబ్బేదే కాని కేవలం విద్యాభ్యాసంవల్ల కాదు. కళ ఈశ్వర స్వరూపం. కళారాధనే భగవదారాధన. కళాకరుడు పరాధీనుడుగా బ్రతకలేడు. అతడు పరాధీనుడైతే కళకు అపచారం చేసినవాడవుతాడు. నిర్జీవుడౌతాడు. అంతేకాదు; ఆత్మ రహితుడవుతాడు. అట్టివాని జీవితం వ్యర్థం. కళాకారుడు తన జీవితం కళకు అంకితం చేసుకొని కళా తపస్విగా బ్రతకాలంటే అతనికి స్వాతంత్ర్యం ఉండితీరాలి. ఆ స్వాతంత్ర్యం లేనప్పుడు కళాకారునికి ఏమీ ఉండదు. సమస్తమూ నాశనమవుతుంది. రాజు ఆడమన్నప్పుడు ఆడడమూ, పాడమన్నప్పుడు పాడడమూ నిజానికి కళ కాదు. అది విలాస వస్తువుగా, నిషా ద్రవ్యంగా మారిపోతుంది. నన్ను కోట గోడలమధ్య బంధించి, ఆ రాజు కట్టడిలో ఉంచితే నా ఆశయాలు అడుగంటినట్లే కదా?"

"ఆచార్యా, మన్నించండి. ఇప్పటికి కాని కళాత్మకమైన హృదయసీమ నాకు దృగ్గోచరం కాలేదు."

"అమ్మా! నువ్వు చిన్నదానివి. కాలక్రమేణా అన్ని విషయాలూ నీకే అవగతం అవుతాయి."

శశాంకుడు కొలదిసేపు ఆలోచించినమీదట సముద్రగుప్త సార్వభౌమునికి ప్రత్యుత్తరం వ్రాసి పంపాడు. రాజు ఆహ్వానానికి కృతజ్ఞత

**ఎ. వి. నరసింహాచార్యులు**

తెలియపరుస్తూ, రాజాస్థానంలో తనవంటి పూర్వాచార పరాయణునికి తగు గౌరవం లభించదని, ఆ కారణంచేత రాజాజ్ఞ మన్నించలేకపోయినందుకు క్షమించమని కోరాడు శశాంకుడు.

• • •

తన ఆహ్వానాన్ని శశాంకుడు తిరస్కరించడం అవమానకరమైనదిగా పరిగణించాడు సముద్రగుప్తుడు. రాజకోపం అవధులు దాటింది. సముద్రగుప్తుడు ప్రధాన మంత్రిని పిలిపించి జరిగినదంతా తెలియపరిచాడు.

"మీరు స్వయంగా వెళ్ళి మరొకసారి మా అభిప్రాయాన్ని ఆచార్య శశాంకునికి విశదీకరించండి. ఎలాగైనా మన ఆస్థానంలో ఉండడానికి ఆయన అంగీకరించేటట్లు చేయండి" అని మహామంత్రిని కోరాడు సముద్రగుప్తుడు.

రాజాజ్ఞమేరకు వెంటనే మహామంత్రి సపరివారంగా ఆచార్య శశాంకుని ఆశ్రమానికి వెళ్ళాడు.

అతిథి సత్కారాలన్నీ యథావిధిగా జరిగిన మీదట వచ్చిన పని ఏమిటో శశాంకునికి తెలియజేశాడు మహామంత్రి.

"ఆచార్యా, తమరు విద్యాసంపన్నులు. తమకు తెలియనిది లేదు. అంతగా చెప్పవలసిన పనిలేదు. చక్రవర్తుల ఆస్థానంలో ఆచార్య పీఠం అలంకరించడానికి మీరే అర్హులు. మీ బహుముఖ ప్రజ్ఞను, పాండిత్య ప్రతిభను తెలిసికొని, ఆచార్య పీఠం అలంకరించవలసినదని చక్రవర్తే స్వయంగా సగౌరవంగా మిమ్మల్ని కోరుతున్నారు. అలాంటప్పుడు మీరు అంగీకరించకపోవడం భావ్యమా? కళానిధులని మీకు అగ్రస్థానం దత్తం చేయాలని చక్రవర్తి సంకల్పించినప్పుడు నిరాకరించడం న్యాయమేనా?" అన్నాడు మహామంత్రి.

"ఆర్యా, చక్రవర్తి లేఖవల్ల వారి అభిమతం తెలిసికొన్నాను. వారి ఔదార్యానికి కృతజ్ఞుణ్ణి. కాని నేను పరమేశ్వరునికి తప్ప మరెవరికీ తల వంచి పరాధీనుడుగా బ్రతకలేను. ఇదే నా దృఢమైన నిర్ణయం. నా లేఖవల్ల చక్రవర్తికి నా అభిప్రాయం విదితమే. ఇంతకంటె నేను చెప్పవలసినది కాని, మీనుండి వినవలసినది కాని మరేమీ లేదు" అన్నాడు శశాంకుడు.

"రాజాజ్ఞ ధిక్కరించడమే మీ సంకల్పమా?" అని ప్రశ్నించాడు మహామంత్రి.

"తమరేమైనా అనుకోవచ్చు. కాని నా ఆశయ సిద్ధికన్న నాకు కావలసినది లేదు" అన్నాడు శశాంకుడు.

"అయితే రాజదండనకు పాత్రులు కావడానికి సిద్ధమేనా?"

"దైవ సంకల్పం ఎలా ఉంటే అలాగే జరుగు [illegible]

[illegible]గింది మహామంత్రివల్ల తెలుసుకొన్నాడు [illegible] ఆచార్య శశాంకుని శిక్షించి [illegible] బద్ధుని చేయాలన్న పట్టుదల పెరిగింది చక్రవర్తిలో.

ఆ మరునాటి ఉదయం సముద్రగుప్తుడు అశ్వారూఢుడై, అంగరక్షకులతో ఆచార్య శశాంకుని ఆశ్రమానికి వెళ్ళాడు. ఆ సమయంలో శశాంకుడు రాధాకృష్ణుల పూజలో నిమగ్నుడై ఉన్నాడు.

ఆశ్రమవాసులు యథోచితమైన మర్యాదలతో చక్రవర్తికి స్వాగతమిచ్చారు. "కొలది నిమిషాలలో గురుదేవుల పూజ పూర్తి అవుతుంది. వేచి ఉండ"మని సవినయంగా చక్రవర్తికి విన్నవించారు.

ఆశ్రమవాసులు సమర్పించిన ఆసనాన్ని చక్రవర్తి స్వీకరించలేదు. పూజా మందిరంలో ప్రవేశించి నిలబడే శశాంకుని శ్రద్ధతో పరిశీలిస్తున్నాడు. పదిహేను నిమిషాలు గడిచాయి. ధ్యాన నిమగ్నుడైన ఆచార్యుడు కన్నెత్తి చక్రవర్తి వంక చూడలేదు. చక్రవర్తి ఉనికిని గమనించినట్లు కూడా లేదు.

ఈ పరిస్థితిని చక్రవర్తి సహించలేకపోయాడు. అహంకారం అవధులు దాటిపోయింది. శశాంకుడు తనను అవమానించాడన్న భావం బలపడింది. క్రోధావేశం హెచ్చింది. "తక్షణమే శశాంకుని బంధించి తీసుకొని ర"మ్మని అనుచరులను ఆజ్ఞాపించి, రాజధానికి తిరిగి వెళ్ళిపోయాడు.

రాజాజ్ఞననుసరించి, భటులు శశాంకుని బంధించి, ఆస్థానానికి తీసుకొనిపోయారు. ధ్యానమగ్నుడైన శశాంకునికి జరిగినదేమీ తెలియదు. ప్రకృతంలో పదేసరికి రాజసన్నిధిని ఉండడం ఆచార్యునికి ఆశ్చర్యం కలుగజేసింది. చక్రవర్తిని చూచి చేతులు జోడించి వందనం చేసి, "తమ సన్నిధికి నన్ను రప్పించడానికిగల కారణం ఏమిటో తెలియడం లే"దని మనవి చేశాడు.


సముద్రగుప్తునికి అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. "శశాంకా, దివాంధ! ఏమి నక్క వినయం! ఏమి గర్వం! ఆమాత్రమైనా తెలియదా నీకు?" అని గద్దించాడు.

"రాజా! అధికారం ఉంది కదా అని నన్ను అకారణంగా దూషించవద్దు. నాకు తెలిసినంత వరకు నే నేమీ నేరం చెయ్యలేదు" అన్నాడు శశాంకుడు.

"హా! నువ్వేమీ నేరం చేయలేదా? కళాకోవిదుడవని భావించి సగౌరవంగా ఆస్థానానికి రమ్మని ఆహ్వానిస్తే తిరస్కరించడం నేరం కాదా? అప్పటికీ నీ అపరాధం మన్నించి నేనే స్వయంగా నీ ఆశ్రమానికి వస్తే కన్నెత్తి అయినా చూడకపోవడం నేరంకాదా? శశాంకా, నీవే కళాకారుడవని భావించి విర్రవీగుతున్నట్లున్నావు. మేము కోరితే వీబోటివారు వేలకొలది మా ఆస్థానంలో మమ్మల్ని ఆశ్రయించుకొని బ్రతుకుతారు. కాని నాకు పట్టుదలే ప్రధానం. ఆఖరిసారి నా ఆజ్ఞగా చెప్తున్నాను. నేటికి పదవ రోజు సూర్యోదయాత్పూర్వం మా ఆస్థానంలో ఉండడానికి అంగీకరించకపోతే నీకు మరణదండన తప్పదు."

"ప్రభూ! నా దొక విన్నపం. నేను పరాధీనుడినై కళాకారుడుగా జీవించలేను. నా అంతరాత్మ సాక్షిగా చెబుతున్నాను—నన్ను నేను వంచించుకోలేను. పరమేశ్వరుని విలాసం ఎలా ఉంటే అలాగే జరుగుతుంది" అని స్థిరచిత్తంతో సమాధానమిచ్చాడు శశాంకుడు.

నిర్ఝరిణి స్థితి దయనీయంగా పరిణమించింది. రాజు కొలువులో నర్తకిగా ఉండడం ఆమెకు ఇష్టంలేదు. శశాంకుని ఆదేశానికి విరుద్ధంగా నడుచుకోవడం అంతకన్నా ఇష్టంలేదు. అయినా రాజశాసనం శిరసావహించకపోతే తన తల్లి కళావతి ఆస్థానంనుండి వెడలనడపబడుతుందనే భయం కొంది ఆ మరునాడు నిర్ఝరిణి నర్తకిగా ఉండడానికి అంగీకరించక తప్పలేదు. తన ఆశయాలకు తిలోదకాలిచ్చి, ఆచార్యుని మాటలకు విరుద్ధంగా వ్యవహరించవలసి వచ్చింది కదా అని ఆమె



నతశిరస్క
చిత్రం—ప్రేమచంద్రగోస్వామి (మైసూర్)

దుఃఖిస్తూ ఉంది.

ఉజ్జయినికి కొలది దూరంలో ఉన్న ఒక రాజప్రాసాదంలో శశాంకుని నిర్బంధంలో ఉంచారు. నిర్ఝరిణి అక్కడికి పోయి ఆచార్యుని దర్శించి జరిగినది వివరించి గోడుగోడున విలపించింది.

"విచారించకు, తల్లీ! ఎంతటివారికైనా దైవసంకల్పం మీరడం సాధ్యంకాదు కదా!" అని ఆమెను ఊరడించాడు శశాంకుడు.

రాజు పెట్టిన గడువు సమీపిస్తూ ఉంది. రాజాజ్ఞ ననుసరించి కొందరు శశాంకునివద్దకు పోయి హితవచనాలు పలుకుతూ, రాజాస్థానంలో చేరడానికి అంగీకరించమని అనేక విధాలుగా అతనికి బోధించసాగారు. ఆస్థానంలో చేరితే సుఖ సంతోషాలు అనుభవించవచ్చుననీ, సకల సంపదలు పొందవచ్చుననీ ప్రలోభపెట్ట సాగారు. ఏమైనా ఆచార్యుని సంకల్పం మార్చడం వారికి సాధ్యం కాలేదు.

...ని ప్రయత్నాలవల్ల ప్రయోజనం శూన్య ... ...సుకోవలసి వచ్చింది.

... రోజులా సముద్రగుప్తునికి ఒకటే ... ఆచార్య శశాంకుడు తన ఆజ్ఞ ఉల్లం ఘిస్తాడా? లేక మరణదండనకు భయపడి తన ఆస్థానంలో ఉండడానికి అంగీకరిస్తాడా? అని ... మథనపడుతున్నాడు. మరునాటితో ... పూర్తి అవుతుండగా శశాంకుని రప్పించి, ... లో చేరడానికి అంగీకరించమని రాజు ... కోరాడు. శశాంకుడు తన నిర్ణయం మార్చేది లేదని చెప్పి చేశాడు. తొలి నిర్ణయాను సారం ఆ రోజున శశాంకునికి మరణదండన ... ...పుతుందని ఆనాడు నిండు సభలో ప్రక టించాడు. న్యాయస్థానాలు కాని, అమాత్యులు కాని ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి ... అవకాశం కల్పించలేదు.

... రోజంతా శశాంకుడు తంబురా మీటుతూ, ... స్మరణ చేస్తూ, ఈశ్వర ధ్యాన తత్ప ... అయ్యాడు ... వెంది బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా గడిపాడు.

ఆ రాత్రి నిర్ఝరిణి యథాప్రకారం రాజ భవనంలోని నృత్యశాలలో ప్రవేశించింది. తన నృత్య ప్రదర్శనం నిర్వహించడానికి ఆమె అక్కడికి వెళ్ళింది. కాని ఆమె మనసు వికలంగా ఉంది. పితృతుల్యుడైన శశాంకుడు రాజు ఆగ్రహానికి గురియై ప్రాణాలు కోల్పోతున్నాడన్న భావన ఆమెను దహించివేస్తున్నది. 'ఆచార్యుడు లేక పోతే తన కళకు విలువలేదు. అప్పుడు తన జీవితమే వ్యర్థం' అని తలపోస్తూ ఉంది ఆమె. బరువైన హృదయ భారంతో ఆమె నృత్యం ప్రారంభించింది.

ఆ రాత్రి నృత్యశాలకు వచ్చిన రాజు ముఖం కూడా కళావిహీనంగానే ఉంది. నిత్యమూ హర్షోత్సాహాలతో నిండివుండే నృత్యశాల సహితం విషాదానికి నెలవుగా ఉంది.

అసంకల్పితంగా నిర్ఝరిణి విషాదకరమైన నృత్యమే ప్రదర్శించింది. ఆమె నృత్యభంగిమలు

# కళాకారులు

రసమయమైన సంగీతంతో సహజత్వం సంత రించుకొని ప్రేక్షకులను దుఃఖావేగంతో కలచి వేశాయి. ఆనాడు నృత్యశాలలో అచేతనాలు కూడా చైతన్య విలసితాలై దుఃఖిస్తున్నట్లుగా తోచింది.

చక్రవర్తి సహించలేక ప్రదర్శనం పూర్తి కాకుండానే నృత్యశాల విడిచి వెళ్ళిపోయాడు వెంటనే నృత్య ప్రదర్శనం నిలిపివేయడం జరిగింది.

ఆ రాత్రి రెండవ యామం గడిచింది. కోటలో అంతటా నిశ్శబ్దం ఆవరించి ఉంది. పహరా సైనికులు సహితం నిద్రతో జోగుతున్నారు. ఆ సమయంలో ఒక రాజభటుడు సవ్వడి చేయ కుండా కోట గడిచి, ఆచార్య శశాంకుడు బంధి తుడై ఉన్న భవనం చేరుకొన్నాడు. అక్కడ కూడా సైనికులు గాఢ నిద్రలో మునిగిఉన్నారు. అందరినీ తప్పించుకొని రాజభటుడు శశాంకుని గది చేరాడు. ఆ గదిలోనుంచి అతి శ్రావ్యంగా తంబురాధ్వని వినవస్తూంది.

తలుపు తెరిచిన చప్పుడు వినపడగా శశాంకుడు తల తిప్పి రాజభటుని చూచి "ఏం నాయనా, తెల్లవారిందా? రాజదండన అనుభవించడానికి నేను సిద్ధంగానే ఉన్నాను" అన్నాడు.

రాజభటుడు తలపాగా తొలగించి ఆచార్యునికి నమస్కరించాడు. శశాంకుని ఆశ్చర్యానికి మేరలేదు. రాజభటుని వేషంలో వచ్చినది నిర్ఝరిణి.

"మన్నించండి, గురుదేవా! నేను మీ శిష్యురా లను" అన్నదామె.

"ఏమమ్మా, నిర్ఝరిణీ, ఇలా వచ్చావు?" అన్నాడు శశాంకుడు.

"నా పెన్నిధిని ఆలకించమని ఆఖరిసారి ప్రార్థించడానికి."

"ఏమిటమ్మా అది?"

"తండ్రీ, మీరు మరణదండనకు గురిఅయి

సాధించగలిగే దేముంది? ఆశయసిద్ధికి జీవితాన్నే కోల్పోవడం ఉచితమా? నాపై కరుణ చూపి మీ కర్తవ్యాన్ని నెరవేర్చమని ప్రార్థిస్తున్నాను. తండ్రీ!"

"అమ్మా, ఈ విషయంలో మరల మరల ఆలోచించడానికి ఏమీ లేదు. నా కర్తవ్యం నాకు తెలుసు. నీవు అమాయకురాలివి. తెలియక ఏమో మాట్లాడుతున్నావు. సర్వ విద్యా పారంగతుడైన సామ్రాట్టే నన్ను అపార్థంచేసికొన్నాడు. నాకు ఈ జన్మకు ఆశయసిద్ధి లేదు. మరణమే కోర దగినది నాకు. అమ్మా, త్వరగా వెళ్ళిపో ఇక్కడి నుంచి. ఎవరైనా చూస్తే ఇక్కట్టుల పాలవుతావు."

నిర్ఝరిణి శోకావేగం ఆపుకొనలేకపోయింది. విలపించింది.

"తండ్రీ, ఈ దీనురాలిమీద మీకు కరుణ లేదు. మీరులేకపోతే నా జీవితం వ్యర్థం. నేనూ తమపాదాలచెంతనే ప్రాణం విడుస్తాను" అంటూ నిర్ఝరిణి చరాలున కత్తి తీసి పొడుచుకొన బోయింది.

అంతలో అక్కడ ప్రత్యక్షమైన వ్యక్తి ఆమె చేతిని బలంగా పట్టుకొని కత్తి లాగుకొన్నాడు. ఆ వచ్చినవాడు సముద్రగుప్త చక్రవర్తి.

చక్రవర్తి ఆచార్య శశాంకుని పాదాలమీద పడి, "అజ్ఞానంతో నేను చేసిన తప్పు మన్నిం చండి. ఇప్పటికి కాని మిమ్మల్ని అర్థం చేసుకొన గల శక్తి నాలో జనించలేదు" అని ప్రార్థించాడు.

"మహారాజా, గతించినదానికి చింతించవద్దు. ఉమపోటివారు తెలుసుకొనవలసినది లేదు. 'విద్యా నేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్' అన్నారు పెద్దలు. తమ ఔదార్యానికి నేను కృతజ్ఞుణ్ణి" అన్నాడు శశాంకుడు.

ఆ తరువాత సముద్రగుప్తుడు నిర్ఝరిణిని ఉద్దేశించి ఇలా అన్నాడు : "అమ్మా, నిర్ఝరిణీ! ఆచార్యునితో నీకున్న పవిత్రమైన అనుబంధం కూడా తెలుసుకొని ధన్యుణ్ణయ్యాను. ఆచార్యుని వల్ల కళామహత్వం తెలుసుకొన్నాను. రెండు విధాలుగానూ నేను ధన్యుణ్ణయ్యాను."

* * *

అది పౌర్ణమి. నిండు చంద్రుడు తన పండు వెన్నెలతో శశాంకుని ఆశ్రమానికి శోభ చేకూర్చాడు. మలయానిలుడు ఆశ్రమవాసు లందరిని స్పృశించి ఆనంద లోకాలలో విహ రింప చేస్తున్నాడు.

ఆ సమయంలో సముద్రగుప్త సార్వభౌముడు బంధుమిత్ర పరివార పరివేష్టితుడై ఆశ్ర మానికి విచ్చేశాడు. శశాంకుడు, నిర్ఝరిణి నృత్య గానాలతో అందరిని ఆనందింపజేశారు.

పిమ్మట ఉభయులకు కృతజ్ఞత తెలుపుతూ, "నేటినుండి ప్రతి పున్నమిరాత్రి నిర్ఝరిణీ... కులు తమ నృత్య గానాలతో ... ఆనందింపజేయడానికి అంగీకరించ... యాచేస్తున్నా రావన్ను" అని ప్ర...



సహజ సౌందర్యం

ఫోటో—పి. రామకృష్ణ (గుంటూరు-4)

